మహాలక్ష్మీదేవిగా దుర్గామాత

- అమ్మవారి విగ్రహాలను కరెన్సీ నోట్లతో అలంకరించిన భక్తులు
- మండపాల వద్ద ప్రత్యేక పూజలు
- అన్నదానం చేసిన నిర్వాహకులు

డోర్నకల్/ గూడూరు/ దంతాలపల్లి, అక్టోబర్ 8: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడో రోజు అమ్మవారు మహాలక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని డోర్నకల్, గూడూరు, దంతాలపల్లి మండలాల్లోని మండపాల వద్ద దుర్గాదేవి విగ్రహాలను నిర్వాహకులు కరెన్సీ నోట్లతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. డోర్నకల్ మండలంలోని చిల్కోడులో అమ్మవారిని కరెన్సీ నోట్లతో అలంకరించి పూజలు చేశారు. డోర్నకల్ యాదవ్‌నగర్ దుర్గాదేవి మండపం వద్ద, నెల్లికుదురులో వల్లపు నాగరాజు దంపతులు


దంతాలపల్లి: దాట్లలో మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిస్తున్న దుర్గామాత

అన్నదానం చేశారు. గూడూరు మండలంలో, సాయిబాబా ఆలయం, ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసి విగ్రహాలకు పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన రహదారి వద్ద వ్యాపారులు, శ్రీదుర్గా బేకరి వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి భక్తులు కరెన్సీ నోట్లతో అలంకరించి పూజలు చేశారు. దంతాలపల్లిలో అమ్మవారి మండపం వద్ద అన్నదానం చేశారు. దాట్లలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారిని రూ.6.16లక్షలతో అలంకరించగా, మహాలక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చారు.

గూడూరు: కరెన్సీనోట్లతో అమ్మవారిని అలంకరించి పూజలు చేస్తున్న భక్తులు

డోర్నకల్: చిల్కోడులో మహాలక్ష్మీదేవి అలంకరణలో దుర్గాదేవి

గార్ల: ప్రభుత్వ దవాఖానలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న డీఎంహెచ్‌వో మురళీధర్, వైద్యసిబ్బంది

తొర్రూరు: ప్రభుత్వ దవాఖానలో వేడుకల్లో ఆరోగ్య సిబ్బంది

దంతాలపల్లి: పీహెచ్‌సీలో బతుకమ్మ అడుతున్న వైద్య సిబ్బంది

జిల్లాలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

- ప్రభుత్వ దవాఖాన. పీహెచ్‌సీల్లో తీరొక్క పూలను పేర్చి ఆడిపాడిన మహిళా వైద్య సిబ్బంది
- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి మురళీధర్

మహబూబాబాద్ రూరల్/ దంతాలపల్లి/ గార్ల/ డోర్నకల్/ మరిపెడ/ అక్టోబర్ 8: జిల్లాలోని ప్రభుత్వ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మానుకోట, దంతాలపల్లి, గార్ల, డోర్నకల్ పీహెచ్‌సీల్లో మహిళా వైద్యాధికారులు, సిబ్బంది తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఏడో రోజు వేపకాయల బతుకమ్మ ఆడి పాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలటాలతో సందడి చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి మనదని, నిండు నూరేళ్లు బతుకును పండుగలా తీర్చిదిద్దుకోవాలంటూ బతుకమ్మ సందేశాన్నిస్తుందన్నారు. ఆడపడుచుల ఔనత్యాన్ని చాటే బతుకమ్మ పండుగ ప్రత్యేకతను దేశవ్యాప్తం చేయాలన్నారు.

మరిపెడ: బతుకమ్మ సంబురాలను తిలకిస్తున్న డీఎంహెచ్‌వో మురళీధర్

డోర్నకల్: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

ఆడ పిల్లలపై దాడులను అరికట్టాలి : ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 8: సమాజంలో ఆడ పిల్లలకు మంచి గౌరవం ఇవ్వాలని, వారిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మంగళవారం సిడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో 'ఆడ పిల్లలను బతికించుకుందాం' గోడ పత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నేటి సమాజంలో బతుకమ్మను ఏవిధంగా బతికించుకుంటున్నామో అదేవిధంగా ఆడ పిల్లలను కూడా రక్షించుకోవాలన్నారు. ఆడపిల్లల నిష్పత్తిని పెంచాలన్నారు. నాగవాణి, అశోక్, డేవిడ్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 8: ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సూర్నపు సోమయ్య అన్నారు. మంగళవారం ఈదులపూసపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గౌని వెంకన్న, నక్క సైదులు, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, వీరన్న, విష్ణు, రామకృష్ణ, వెంకటమ్మ, సురేశ్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వీడాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 8: జిల్లాలోని అగ్నిమాపక శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథి అన్నారు. మంగళవారం పట్టణంలోని కంకర బోర్డ్ కాలనీలో అపార్ట్‌మెంట్‌లో మంటలు అంటుకున్న బాధితుల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఫైరింజన్ వెంటనే పరిచేసి ఉంటే ఇంత నష్టం జరుగకుండా ఉండేదన్నారు. పెరుగు కుమార్, రమేశ్, శ్యాంప్రసాద్, వీరారెడ్డి రవీందర్, వెంకన్న పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు

మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 8: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టామని, ప్రణాళికా ప్రకారం గ్రామాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

'సద్దుల బతుకమ్మ'కు ఏర్పాట్లు చేయాలి

మహబూబాబాద్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బతుకమ్మ నిమజ్జనం చేసే జమాండ్లపల్లి మున్నేరు వాగు, నిజాం చెరువును మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రధానంగా ఎన్టీఆర్ స్టేడియంలో మహిళలు బతుకమ్మ ఆడేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిజాం చెరువు వద్ద నిమజ్జనం చేసే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా నెల్లికుదురు మండలంలోని జామాల తండాకు చెందిన భూక్యా బోడీ హుస్సేన్‌కు ఎమ్మెల్యే మురళీ నాయక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి : డీఎంహెచ్‌వో

గార్ల, అక్టోబర్ 8: మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి రోగులకు ప్రైవేటుకు దీటుగా మెరుగైన వైద్యం అందించి, సుఖ ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రాం టార్గెట్‌ను పూర్తిచేయాలని, మాతా శిశు సంక్షేమ కార్యక్రమంలో గర్భిణుల పేర్లు నమోదు చేయాలన్నారు. దవాఖాన పరిసరాలను పరిశీలించి పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు ప్రభుత్వ దవాఖానల్లో నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళా వైద్య సిబ్బంది బతుకమ్మలను పేర్చి దవాఖాన ప్రాంగణంలో ఆడిపాడారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, సీహెచ్‌వో సక్రుబాయి, డీపీవీ రవీందర్, హెచ్ఈవో రామకృష్ణ, డీపీహెచ్ఎన్ మంగమ్మ, సూపర్‌వైజర్ ఇస్మాయిల్, వైద్యసిబ్బంది జ్యోత్స్న, పద్మ, లలిత, దివ్య, సునీత, జయ, నాగమణి పాల్గొన్నారు.

యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 8: యువత తలుచుకుంటే సాధించ లేనిది ఏదీ లేదని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఎస్పీ మాట్లాడారు. నిరుద్యోగ యువత కోసం అర్హతనుబట్టి వచ్చిన ఉద్యోగం చేసుకుంటూ మరో ఉన్నత ఉద్యోగం కోసం ప్రయత్నం చేయాలన్నారు. ప్రతిభ ఆధారంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కాలేజీ దశలోనే మంచి స్కిల్స్, నైపుణ్యాల పై శిక్షణ తీసుకుకోవాలని, మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన 45 కంపెనీల హెచ్ఆర్‌లు పాల్గొన్నారని, జిల్లాలో 2,500 మంది యువత హాజరవగా, 375 మందికి ఉద్యోగాలు, 612 మంది శిక్షణకు ఎంపికైనట్లు తెలిపారు. వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. ఏఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ తిరుపతి రావు, సీఐలు దేవేందర్, సర్వయ్య, బాబురావు, రవి కుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.


అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

జాబ్ మేళాకు తరలివెళ్లిన యువత

కురవి: జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. యువత అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా జాబ్‌మేళాకు వెళ్లడంతో కురవి ఎస్సై గండ్రాతి సతీశ్ రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు సదయ్య, వెంకన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో

నర్సింహులపేట, అక్టోబర్ 8: మండల పరిధి గ్రామాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని లోకల్‌బాడీ అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అన్నారు. మంగళవారం లోక్యతండా, రూప్లాతండా పాఠశాలను ఆయన పరిశీలించి, వాష్ ఏరియాల్లో నల్లాలు, మరుగుదొడ్లు సరిగా లేకపోవడం, మిషన్ బాగీరథ నీరు వృధాగా పోవడంతో పాఠశాల పునఃప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం నర్సింహులపేటలో లేఔట్ లేని ప్లాట్లు నిబంధనల ప్రకారం ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉంటే ఇరిగేషన్ అధికారులు, కోర్టు కేసులుంటే రెవెన్యూ అధికారులు పరిశీలించాలన్నారు. జీపీ నిబంధనల ప్రకారం రోడ్డు వదిలి కొలతల ప్రకారం ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్‌లో నిర్ణయించిన డబ్బులు చెల్లించి అనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో కే మాధవి, ఎంపీవో యాకయ్య, ఆర్ఐ అఖిల్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మధు, వినోదకుమార్, సిబ్బంది ఉన్నారు.


ఎల్ఆర్ఎస్ లేని ప్లాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో

జిల్లాలో 362 మందికి టీచర్ ఉద్యోగాలు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 8: జిల్లాలోని 362 మంది టీచర్ రిక్రూట్‌మెంట్ అభ్యర్థులకు నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు అందించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎంపికైన అభ్యర్థులను తీసుకెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, నేడు ఉదయం ఆరు గంటలకు కలెక్టరేట్ కార్యాలయం నుంచి బస్సులు బయల్దేరుతాయన్నారు. అభ్యర్థులు సకాలంలో రావాలని డీఈవో పేర్కొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాలు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 8: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బతుకమ్మ ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. నేడు కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్నామని, అన్ని విభాగాల మహిళా ఉద్యోగులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

మార్కెట్‌కు నాలుగు రోజుల సెలవు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 8: మానుకోట వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజుల సెలవు ఇస్తున్నట్లు మార్కెట్ సెక్రటరీ షంశీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న దుర్గాష్టమి, 11న మహర్నవమి, 12న విజయ దశమి, 13న ఆదివారం సెలవు దినమని పేర్కొన్నారు. 14న మార్కెట్‌లో యథావిధిగా క్రయవిక్రయాలు జరుగుతాయని వ్యాపారులు, రైతులు గమనించి సరుకులను మార్కెట్ తీసుకురావాలని కోరారు.

మృతుడి కుటుంబానికి రెడ్యా పరామర్శ

చిన్నగూడూరు, అక్టోబర్ 8: జాయింట్ డైరెక్టర్(పౌర సమాచార శాఖ)డీఎస్ జగన్ మామ గుగులోత్ దేవానాయక్ వర్ధన్నపేట మండలం రాంధన్‌నాయక్ తండాలో మృతి చెందారు. ఉగ్గంపల్లిలో ధర్మసోత్ బుగ్గి, మరిపెడ లోక్యాతండాకు చెందిన బానోత్ హరి మృతి చెందగా, మృతదేహాలపై మంగళవారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట డీఎస్ వెంకన్న, మంగీలాల్, సోమోజీ, వీరన్న, భాస్కర్, హరినాయక్, యాకి, సూక్యా, పాపన్న, వెంకన్న తదితరులు ఉన్నారు.

పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కేసముద్రం, అక్టోబర్ 8: కేసముద్రం విలేజిలోని పశువైద్యశాల ఎదుట భూమిని ఆక్రమించుకున్నారని తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నిర్వాసితులు మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కేసముద్రం విలేజికి చెందిన వీరస్వామి, అమీర్, ఎల్లయ్య, జే ఐలయ్య, వీ ఐలయ్య, సారయ్య, వెంకన్న మాట్లాడారు. 'తమది నిరుపేద కుటుంబాలని, ఉండడానికి స్థలం లేకపోవడంతో గ్రామానికి చెందిన ఈరసాని రామ్మోహన్‌రెడ్డికి మా బాధను తెలుపగా పశువైద్యశాల ఎదుట 40 ఏండ్ల క్రితం ఇండ్ల స్థలాలు దానం చేశాడని' తెలిపారు. ఆ భూమి రామ్మోహన్‌రెడ్డి పేరుపై ఉండడంతో 2010లో రిజిస్ట్రేషన్ చేశాడన్నారు. ఇటీవల రామ్మోహన్‌రెడ్డి మృతి చెందగా, కొందరు కావాలనే అతడి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

డోర్నకల్, అక్టోబర్ 8: ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తోడేళ్లగూడెంలో మంగళవారం జరిగింది. ఎస్సై వంశీధర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సీహెచ్ ప్రసాద్ (38) రైస్ మిల్లులో టాటా ఏస్ వాహనానికి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ప్రసాద్ మద్యానికి బానిసై సోమవారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమారై ఉన్నారు. మృతుడి భార్య అచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ఇనుగుర్తి, అక్టోబర్ 8: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుజ్జునూరి బాబురావు సతీమణి రామతారా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె కుటుంబానికి మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మిగౌడ్ చెరో క్వింటా బియ్యం పంపించగా మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ డీకొండ వెంకన్న ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, యూత్ నాయకులు కూటికంటి మధు, వేముల శ్రీనివాస్, జీలింగన్న పాల్గొన్నారు.

బియ్యం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-326343

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

చిన్నగూడూరులో వీధిలైట్ల ఏర్పాటు



విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

చిన్నగూడూరు, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని పలు వీధుల్లో పంచాయతీ సిబ్బంది మంగళవారం వీధిలైట్లను ఏర్పాటు చేశారు. పక్షం రోజులుగా వీధిలైట్లు వెలగకపోవడంతో స్థానిక ప్రజలు సాయంత్రం వీధుల్లోకి రావాలంటే భయాందోళనలు చెందారు. ఈ సమస్యపై 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'అంధకారంలో చిన్నగూడూరు' శీర్షికన కథనం ప్రచురితమవడంతో పంచాయతీ అధికారులు స్పందించారు. ఎట్టకేలకు మండల కేంద్రంలోని ఆయా వీధుల్లో పండుగపూట వీధిలైట్లను ఏర్పాటు చేశారు. దీంతో నమస్తే తెలంగాణ దిన పత్రికకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

చెరువుకట్ట గండిని పూడ్చిన పూజారి

అభినందించిన రైతులు, ప్రజలు

కురవి, అక్టోబర్ 8: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని ముత్యాలమ్మ చెరువు కట్ట కొట్టుకుపోయింది. సిమెంట్ రోడ్డు కింద మట్టి పూర్తిగా కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో కురవి బొడ్రాయి ప్రతిష్ఠాపన దాత, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు బుక్క స్వాతి భర్త పూజారి వీరన్న సొంత ఖర్చులతో మంగళవారం కట్టను పూడ్చించారు. సుమారు 30కిపైగా ట్రక్కుల మట్టితో గండిని పూడ్చడమే కాకుండా, కట్ట మొత్తం జేసీబీతో శుభ్రం చేయించారు. దీంతో గ్రామస్తులు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ వీరన్నను అభినందించారు.


కట్ట గండిని పూడ్చిస్తున్న వీరన్న

పంచాయతీ కార్మికులకు వేతనాలివ్వాలి

నెల్లికుదురు, అక్టోబర్ 8: గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకొని వేతనాలు ఇవ్వడం లేదని, వెంటనే ఇవ్వకపోతే పెద్దఎత్తున ధర్నాలు చేస్తామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య ప్రభుత్వాన్ని డామాండ్ చేశారు. మంగళవారం జీపీ పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని కార్మికులకు వేతనాలు వచ్చాయని, మహబూబాబాద్ జిల్లాలో మాత్రమే రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెడింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు.

నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

మార్కెట్ చైర్మన్‌కు వ్యాపారుల సన్మానం

కేసముద్రం, అక్టోబర్ 8: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డిని మంగళవారం తన కార్యాలయంలో వ్యాపారులు, రైతులు, కార్మికులు, డైరెక్టర్లు ఓలం రమేశ్, చిదురాల వసంతరావును సన్మానించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఓలం ప్రభుకిరణ్, అనుమాండ్ల వేణుగోపాల్‌రెడ్డి, సంకపల్లి జనార్దన్‌రెడ్డి, గార్లపాటి ప్రమోద్, పబ్బతి వెంకటేశ్వర్లు, మాసాడి శ్రీనివాస్, బీ వెంకటేశ్వర్లు, గార్లపాటి ప్రదీప్, కొత్తకొండ ఆకాశ్, శ్రీరాం వెంకన్న, సట్ల శ్రీనివాస్, రైతులు ఉన్నారు. అనంతరం కూలీల రేట్లు పెంచడంపై కార్మికులు, రైతులు, వ్యాపారులతో మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి చర్చలు జరిపారు. కొలిక్కి రాకపోవడంతో మరో సారి చర్చిద్దామని సూచించారు.


చైర్మన్ సంజీవరెడ్డిని సన్మానిస్తున్న వ్యాపారులు

గంగూనాయక్‌కు బీఎస్‌పీ అవార్డు

గూడూరు, అక్టోబర్ 8: మండలంలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన పాడియా గంగూనాయక్‌కు బహుజన సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. సోమవారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో గంగూనాయక్‌కు జాతీయ స్థాయిలో అవార్డును అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, జనరల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం అందజేశారు. గంగూనాయక్ 13 ఏండ్లుగా మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేశారు. అవార్డు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు.


అవార్డు అందుకున్న గంగూనాయక్

పీఆర్టీయూ రాష్ట్ర కమిటీలో జిల్లా ఉపాధ్యాయులు

తొర్రూరు/ నర్సింహులపేట/ మరిపెడ/ డోర్నకల్/ నెల్లికుదురు, అక్టోబర్ 8: పీఆర్టీయూ రాష్ట్ర కమిటీలో జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులకు చోటు దక్కింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో తొర్రూరు మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అసోసియేట్ అధ్యక్షులుగా దుబ్బాక శ్రీధర్‌రెడ్డి, మద్ది లింగమూర్తి, ఏ వెంకట కరుణాకర్‌రెడ్డి, ధరావత్ శంకర్‌నాయక్, రాష్ట్ర కార్యదర్శిగా అక్కిరెడ్డి జయపాల్‌రెడ్డినని ఎన్నుకున్నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. నర్సింహులపేట మండలానికి చెందిన ఆరుగురు ఉపాధ్యాయులకు చోటు దక్కిందని మండల అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్ తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా కే శ్రీనివాస్, ఓ వెంకటయ్య, కే ఎల్లారెడ్డి, ఏ చంద్రమౌళి, ఎన్ శ్యాంసుందర్, ఆర్ నిరంజన్‌రెడ్డి, కే నరసింహారెడ్డి ఎన్నికైనట్లు తెలిపారు. మరిపెడకు చెందిన ఆరుగురు ఉపాధ్యాయులకు స్థానం దక్కింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కుడితి ఉపేందర్‌రెడ్డి, దోమల లింగయ్య, బాయగాని రామ్మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అబ్బూరి సునీల్‌కుమార్ ,రాయిపెల్లి యాకయ్య, రాష్ట్ర కార్యదర్శిగా దత్తప్రసాద్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. డోర్నకల్‌కు చెందిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎల్ రుక్మాంధరావు, అంగోత్ రమేశ్, వెంపటి సీతారాములు, డీఎస్ వినోద్‌కుమార్, ఎం బద్రీనాథ్, కమల ఎన్నికయ్యారు. నెల్లికుదురు మండలం నుంచి ఏడుగురికి చోటు దక్కినట్లు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త నర్సింహారెడ్డి, గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా బానోత్ లక్ష్మణ్, శేషుకుమార్, బొమ్మరాతి సాయిలు, ఉపాధ్యక్షులుగా భూసాని సోమయ్య, కేతిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కార్యదర్శులుగా గంగుల జనార్దన్, ఆకుల దేవన్న ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమకు రాష్ట్ర కమిటీలో అత్యున్నత గౌరవం లభించిందని, దీంతో తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. వారిని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సంకా బద్రినారాయణ, మిర్యాల సతీశ్‌రెడ్డి, మండలాల అధ్యక్షులు అభినందించారు.

తొర్రూరు: రాష్ట్ర కమిటీలో పదవులు పొందిన ఉపాధ్యాయులను అభినందిస్తున్న పీఆర్టీయూ బాధ్యులు

రుక్మాంధరావు

రమేశ్

సీతారాములు


వినోద్‌కుమార్


లక్ష్మణ్


దేవన్న